# ఘనంగా గురు పూజోత్సవం

- దత్తాత్రేయస్వామికి ప్రత్యేక పూజలు
- దత్త చాలీసా పారాయణం పఠించిన భక్తులు
- షిర్డీ సాయిబాబా ఆలయంలో ఎమ్మెల్యే చిట్టెం పూజలు

నారాయణపేట టౌన్, జూలై 3: పట్టణంలోని సాయి విజయకాలనీ షిర్డీ సాయిబాబా మందిరంలో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో కాగడహారతి, గణపతిపూజ, ధూనిపూజ, క్షీరాభిషేకం, హారతి, మధ్యాహ్న హారతి, ధూప్ హారతి, పల్లకీసేవ, శేజాహారతి పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో షిర్డీ సాయి, హనుమాన్ టెంపుల్ కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

### వల్లభాపురం దత్తపీఠంలో..

మక్తల్, జూలై 3: గురుపౌర్ణమి వేడుకలను మక్తల్ మండలం పస్పుల గ్రామంలోని వల్లభాపురంలో వెలిసిన దత్తాత్రేయ స్వామి ఆలయం, పంచదేవ్‌పాడ్‌లోని శ్రీపాదఛాయ ఆశ్రమంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రాప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చారు. పవిత్ర కృష్ణానది తీరంలో కలియుగ ఆదిగురువైన దత్తాత్రేయస్వామి ఆలయంలో భక్తుల రాకను గుర్తించి దత్తపీఠం ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు దత్త చాలీసా పారాయణం పఠించారు. అంతకుముందు కృష్ణానదిలో పుణ్యస్నానాలు ఆచరించుకుని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అలాగే పరంపూజ్య విఠలానంద సరస్వతి మహారాజ్ (విఠల్‌బాబా) సమాధి మందిరంలో బాబాను దర్శించుకుని పూజలు చేశారు. కార్యక్రమంలో నిరంజన్ మాతాజీ, శ్రద్ధానందస్వామిజీ, మక్తల్ ఎంపీపీ వనజ, పస్పుల సర్పంచ్, ఆలయ కమిటీ అధ్యక్షుడు దత్తప్ప, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి రామలింగారెడ్డి, పూజారి రఘు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీపాదఛాయ ఆశ్రమంలో..

మక్తల్ మండలం పంచదేవ్‌పాడ్‌లో శ్రీపాదఛాయ ఆశ్రమంలో కొలువుదీరిన దత్తాత్రేయ స్వామి ఆలయంలో స్వామివారికి కృష్ణానది జలాలతో అభిషేకం చేశారు. అనంతరం ఆలయంలో పీఠాధిపతి శ్రీపతిస్వామి ఆధ్వర్యంలో 'అఖండ దిగంబర యజ్ఞం' నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం, తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.

### మక్తల్ పట్టణంలో..

పట్టణంలోని షిర్డీసాయి ఆలయంలో సోమవారం గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు సాయినాథుడిని దర్శించుకొని పూజలు చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నర్సింహాగౌడ్, బీఆర్‌ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి తాయప్ప తదితరులు పాల్గొన్నారు.

### దామరగిద్ద మండలంలో..

దామరగిద్ద, జూలై 3: మండలకేంద్రంలోని మైసమ్మ ఆలయంలో సోమవారం గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయులు కృష్ణగౌడ్, సత్తి నర్సప్ప, రవీందర్, క్యాసారం భీంరెడ్డి అధ్యాపకులను మెమెంటో, శాలువాతో సన్మానించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఇంజినీర్ గజలప్ప, హోటల్ నారాయణ, కలాల్ రాఘవేందర్, హెచ్‌ఎస్‌ఎన్‌రెడ్డి, డాక్టర్ వెంకట్రాములు, క్యాసారం మోహన్‌రెడ్డి, ఊదరి భీంశప్ప పాల్గొన్నారు.

### కృష్ణ మండలంలో..

కృష్ణ, జూలై 3: మండలకేంద్రంతోపాటు తంగిడిగిలో కృష్ణానది తీరంలోని ఉన్న దత్తాత్రేయ స్వామి ఆలయాల్లో సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. తెల్లవారుజామున అభిషేకం, కాగడహారతి నిర్వహించారు. కార్యక్రమానికి భక్తులు, ప్రజాప్రతినిధులు పాల్గొని వేడుకలను అత్యంతవైభవంగా నిర్వహించారు.

### కోస్గి మండలంలో..

కోస్గి, జూలై 3: గురుపౌర్ణమి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక సాయిబాబా ఆలయం నుంచి మహిళలు ఊరేగింపు నిర్వహించి దత్తపూజ చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ శిరీష మహిళలతో కలిసి బాబా ఆలయంలో పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మాజీ సర్పంచ్ నాగులపల్లి నరేందర్ అన్నదానం చేశారు. పోలేపల్లి ఎల్లమ్మ ఆలయంలో గురుపౌర్ణమి సందర్భంగా యజ్ఞం చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

### వైభవంగా అవధూతస్వామి పల్లకీసేవ

నారాయణపేట టౌన్, జూలై 3: పట్టణంలోని సుభాశ్‌రోడ్డులో ఉన్న అవధూత నర్సింహాస్వామి మఠంలో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకం, రుద్రాభిషేకం, బిల్వార్చన, గురుపాదపూజ, మహామృత్యుంజయ యుక్త గురుగాయత్రి మహాయజ్ఞం, మహామంగళహారతి, నైవేద్యం, తీర్థప్రసాద వితరణ చేశారు. భక్తుల భజన సంకీర్తనల మధ్య స్వామివారి పల్లకీసేవను వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

### ఊట్కూర్ మండలంలో..

ఊట్కూర్, జూలై 3: మండలంలోని నిడుగుర్తి శిరిడి సాయిబాబా మందిరంలో భక్తులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురుస్వామి శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో సాయిబాబాకు అభిషేకం, మంగళహారతి, మధ్యాహ్న హారతి, సాయంకాల సంధ్యా హారతి, పల్లకీసేవ నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో సాయి భక్తులు బ్రహ్మానందరెడ్డి, బాల్‌రాం, రాంరెడ్డి, శివ, వెంకట్రామారెడ్డి, నరేశ్, వెంకటేశ్‌గౌడ్, సాయినాథ్‌గౌడ్, నిజలింగం, నర్సింహ, శంకర్, సాయిచరణ్ తదితరులు పాల్గొన్నారు.

### ధన్వాడ మండలంలో..

ధన్వాడ, జూలై 3: మండలంలోని మందిపల్లి, గున్ముక్ల, ధన్వాడ, ఏంనోనిపల్లిలో సోమవారం గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కిష్టాపూర్‌లో సర్పంచ్ చిట్టెం దామోదర్‌రెడ్డి సారథ్యంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అభ్యాసలోగిలి కార్యక్రమం ప్రారంభించారు. మందిపల్లిలోని ఆంజనేయస్వామి ఆలయంలో టీటీడీ ధర్మప్రచార సమితి సారథ్యంలో జిల్లా కోఆర్డినేట్ రామాచారి ఆధ్వర్యంలో సామూహిక సత్యానారాయణ స్వామి వ్రతాలను నిర్వహించారు. ధన్వాడ షిర్డీ సాయి ఆలయంలో పూజారి కృష్ణయ్య ఆధ్వర్యంలో రాయిచూర్ వెంకటన్నగౌడ్ పాదుక పూజలు చేసి అన్నదానం చేశారు. కార్యక్రమంలో సీఈవో వెంకట్రాములు, ఎంపీటీసీలు కడపయ్య, మాధవి, మాజీ సర్పంచులు శాంతమ్మ, దేవమ్మ, హెచ్‌ఎం సుధీర్‌కుమార్, ఏఎంసీ డైరెక్టర్ కొండారెడ్డి, గురుస్వామి సావిత్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

### మాగనూర్ మండలంలో..

మాగనూర్, జూలై 3: మండలంలోని ఉజ్జెలిలో గురుపౌర్ణమి సందర్భంగా వడ్వాట్ నర్సింహస్వామి, నేరడగం మఠం సిద్ధలింగ మహాస్వామికి పాదపూజ చేశారు. గురుబోధ తీసుకున్న శిష్యులు ప్రత్యేక సభ ఏర్పాటు చేసి వడ్వాట్ నర్సింహాస్వామి, నేరడగం పంచమసిద్ధలింగ మహాస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నేరడగం సర్పంచ్ అశోక్‌గౌడ్, ఎంపీటీసీ ఎల్లారెడ్డి, ఈశ్వర్‌యాదవ్, సాబన్న, వాబయ్య, కనకప్ప, బస్వరాజ్, బన్నప్ప, శేఖర్ పాల్గొన్నారు.


దత్తపీఠంలో గురుపూజోత్సవంలో పాల్గొన్న భక్తులు


ఉజ్జలిలో పాదపూజ చేస్తున్న శిశ్యులు


పేటలో పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే చిట్టెం


కోస్గిలో కలశాలతో ఊరేగింపు నిర్వహిస్తున్న మహిళలు

### గురుపౌర్ణమిలో ఎమ్మెల్యే చిట్టెం

మక్తల్‌టౌన్, జూలై 3: గురుపౌర్ణమి సందర్భంగా సోమవారం పలు ఆలయాలు భక్తుల ప్రత్యేక పూజలతో కిటకిటలాడాయి. ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, నారాయణపేటలోని షిర్డీ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ప్రత్యేక పూజల అనంతరం ఎమ్మెల్యేకు అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే చిట్టెం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు.

### వెండిపల్లెం వితరణ

గురుపౌర్ణమిని పురస్కరించుకొని మక్తల్ షిర్డీ సాయి బాబా ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. పట్టణానికి చెందిన వట్టం శేఖరయ్య దంపతులు స్వామివారి ఆలయానికి అరకిలో వెండిహారతి పల్లెంను వితరణ చేశారు.


జిల్లాకేంద్రంలోని సాయిబాబా ఆలయంలో భక్తుల పూజలు


మక్తల్‌లో వెండిహారతి పల్లెం అందజేస్తున్న శేఖరయ్య దంపతులు


నిడుగుర్తిలో సాయిబాబాకు పూజలు చేస్తున్న భక్తులు


దామరగిద్దలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం


జిల్లాకేంద్రలో స్వామి పల్లకీసేవలో పాల్గొన్న భక్తులు


నేరడగం మఠంలో సిద్ధలింగ మహా స్వామిని సన్మానిస్తున్న గ్రామస్తులు


కిష్టాపూర్‌లో విద్యార్థులకు అల్పాహారం అందజేస్తున్న సర్పంచ్

## మైనింగ్ కోసం ప్రజాభిప్రాయ సేకరణ

కోస్గి, జూలై 3: గుండుమల్ మండల కేంద్రం శివారులో సర్వేనెంబర్ 171లో 12.1406 హెక్టార్లలో భూమి మైనింగ్ కోసం సోమవారం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. శ్రీవినాయక మినరల్స్ వారు మైనింగ్ కోసం ఆర్డీవో రామచందర్, పొల్యూషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సంగీత ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయాలను సేకరించారు. కన్సల్టెన్సీ విష్ణు పర్యావరణ నియంత్రణ ప్రణాళిక సారాంశాన్ని గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, రైతులకు చదివి వినిపించారు. గ్రామస్తులు సానుకూలంగా మైనింగ్‌కు సహకరిస్తామని తీర్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ మధుకర్‌రావు, సర్పంచ్ విజయలక్ష్మి, ఉపసర్పంచ్ రవీందర్‌రెడ్డి, విక్రమ్‌రెడ్డి, తాసీల్దార్ పాండు, మైనింగ్ ఆర్ఐ రమేశ్ పాల్గొన్నారు.

## వైభవంగా మాతా మాణికేశ్వరి జయంతి

నారాయణపేట టౌన్, జూలై 3: మహాయోగిని మాణికేశ్వరీ మాత జయంతి వేడుకలను సోమవారం పట్టణ శివారులోని పగిడిమారి రోడ్డులోఉన్న ఆశ్రమంలో ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని అమ్మవారి పాదుకలకు రుద్రాభిషేకం, క్షీరాభిషేకం, గాయత్రి యజ్ఞం, మహామంగళహారతి, తీర్థప్రసాద వితరణ చేశారు. అంతకుముందు అమ్మవారి చిత్రపటానికి డోలారోహణం కనులపండువగా నిర్వహించారు. భక్తులకు పెద్దఎత్తున అన్నదానం ఏర్పాటు చేశారు. అనంతరం ప్రభుత్వ జిల్లా దవాఖాన, ప్రభుత్వ చిన్నపిల్లల దవాఖానలో పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ రాజేశ్వరీ, ఆశ్రమ కమిటీ సభ్యులు శివరాంరెడ్డి, వాల్వేకర్ నికేతన్, శ్రీనివాస్, సుజాత, రాధమ్మ, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.


ఆశ్రమంలో అమ్మవారి దోలారోహణంలో పాల్గొన్న మహిళలు